[మొదటి పేరు ఇంటిపేరు]

పుట్టిన తేదీ: XX/XX/XXXX ఐ.డీ: XXXXXXXXXX తరగతి: X
జిల్లా X
పాఠశాల X

గణిత అసెస్‌మెంట్ రిపోర్ట్

సంవత్సరం 20XX

Illinois Assessment of Readiness (IAR) పరీక్ష, గణితంలో మంచి గ్రేడ్ సాధించడానికి అవసరమైన నైపుణ్యాలను మరియు జ్ఞానాన్ని మీ విద్యార్థి ఏ విధంగా నేర్చుకుంటున్నారో పరిశీలిస్తుంది. ఈ అంచనాలను ఇల్లినాయిస్ అభ్యాస ప్రమాణాలు అని పిలుస్తారు. ప్రమాణాలను ఇక్కడ చూడవచ్చు: **https://www.isbe.net/Documents/math-standards.pdf.**

మొదటి పేరు యొక్క స్కోరు	నైపుణ్యం
772	ఈ అసెస్‌మెంట్ విషయంలో విద్యార్థికి ఉన్న దృఢమైన అవగాహనపైనా, అలాగే ఈ సబ్జెక్టులో నేర్చుకున్న అంశాలను అన్వయించగలగడంపైనా ఇది ఆధారపడి ఉంటుంది. విద్యార్థి తదుపరి తరగతికి సంబంధించిన విద్యాపరమైన అంచనాలకి సిద్ధంగా ఉన్నాడని మరియు ఆ దిశగా పురోగమిస్తున్నాడని ఈ పనితీరు నిరూపిస్తుంది.

772

ప్రావీణ్య స్థాయి కంటే తక్కువ	దాదాపు ప్రావీణ్య స్థాయి	ప్రావీణ్యం	ప్రావీణ్య స్థాయికి మించి
650 – 700	700 – 750	750 – 810	810 – 850

దోష పరిధి మనకు చెప్పేదేమిటంటే, మీ విద్యార్థి అదే పరీక్షను రేపు మళ్లీ రాసినట్లయితే, వారి స్కోరు కొన్ని పాయింట్లు ఎక్కువై ఉండొచ్చు లేదా తక్కువై ఉండవచ్చు — దానికి కారణం వారు కొత్త విషయాలు నేర్చుకున్నారని కాదు లేదా విషయాలు మర్చిపోయారని కాదు, కానీ పరీక్షలు ఏ వ్యక్తికి ఎంత తెలుసో మాత్రమే అంచనా వేయగలవు. దీనిని ఒక శ్రేణిగా భావించండి.

రాష్ట్ర సగటు	**738**
జిల్లా సగటు	**719**
పాఠశాల సగటు	**722**

68

మీ విద్యార్థి వృద్ధి శాతాన్ని (SGP) అర్థం చేసుకోవడం: SGP అనేది ఒక విద్యార్థి ఏదైనా ప్రమాణాన్ని చేరుకున్నాడా లేదా అనే విషయంపై కాకుండా, గతంలో తనతో సమానమైన స్కోర్లు సాధించిన ఇతర విద్యార్థులతో పోలిస్తే, ఆ విద్యార్థి వృద్ధి రేటు ఏ విధంగా ఉందో తెలియజేస్తుంది. ఇది ఒక శతాంశం — వైద్యుల వద్ద నమోదు చేసే ఎత్తు శతాంశాల వంటిది. రాష్ట్ర సగటు ఎల్లప్పుడూ 50వ శతాంశంలో ఉంటుంది. మీ విద్యార్థి SGP 68; అంటే, వృద్ధి రేటు, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఇదే తరహా విద్యార్థులలో 68% మందితో పోలిస్తే సమానంగా లేదా అంతకంటే వేగంగా ఉందని అర్థం.



మొదటి పేరు యొక్క ఫలితాల గురించి వ్యక్తిగతీకరించిన వీడియోను చూడటానికి మరియు అసెస్‌మెంట్ గురించి మరింత తెలుసుకోవడానికి, కుడివైపున చూపిన QR కోడ్‌ను ఉపయోగించండి లేదా సందర్శించండి **familyportal.pearson.com/il.**

మీ విద్యార్థి ISR యొక్క వేరొక ఫార్మాట్ కోసం, assessment@isbe.net లో ISBEని సంప్రదించండి.

గణితంలోని నాలుగు రంగాలను నిశితంగా పరిశీలిద్దాం

మొత్తం పరీక్షలోప్రావీణ్యం సాధించిన విద్యార్థులతోపోలిస్తే, ప్రతి గణిత ఉప విభాగంలోమీ విద్యార్థులు ఎలా రాణించారోఉన్నత, మధ్య మరియు దిగువ స్థాయిలు చూపిస్తాయి.

ఉన్నత స్థాయి అంటే మీ విద్యార్థి పనితీరు, మొత్తం మీద ప్రావీణ్యం లేదా ప్రావీణ్య స్థాయికి మించి స్కోర్ చేసిన విద్యార్థులతోసమానంగా ఉందని అర్థం. దీని అర్థం, ఆ నిర్దిష్ట రంగంలోమీ విద్యార్థి కేవలం దాని ఆధారంగానే 'ప్రావీణ్య స్థాయి' కంటే అధిక మార్కులు సాధించారని కాదు.

మధ్య మరియు దిగువ స్థాయిలు అనేవి, మొత్తం మీద ప్రావీణ్యం సాధించిన విద్యార్థుల నుండి ఆశించే స్థాయికి మీ విద్యార్థి పనితీరు దగ్గరగా లేదా అంతకంటే తక్కువగా ఉన్న రంగాలను సూచిస్తాయి.

Performance Level Descriptors (PLDs) మరియు Samples to Successలను ఉపయోగించి, తరగతి స్థాయి నైపుణ్యాల గురించి మరింత తెలుసుకోవడానికి వీటిని సందర్శించండి **https://www.isbe.net/Pages/Performance-Level-Descriptors.aspx.**

ఈ వనరులు, విద్యార్థుల నైపుణ్యాలను నాలుగు పనితీరు స్థాయిలను ఉపయోగించి వివరిస్తాయి; కాబట్టి, మీరు సాధారణంగా కనిపించే అధిక/మధ్యస్థ/తక్కువ అనే లేబుళ్లను ఇందులోచూడలేరు. దానికి బదులుగా, విద్యార్థులు ప్రతి స్థాయిలోప్రదర్శించే నైపుణ్యాల పూర్తి శ్రేణికి సంబంధించిన ఉదాహరణలను అవి చూపిస్తాయి. గణితంలోని ప్రతి విభాగంలోనూ, ఆయా తరగతి స్థాయికి తగిన నైపుణ్యం ఎలా ఉంటుందోమరింత స్పష్టంగా అర్థం చేసుకోవడానికి ఇది మీకు సహాయపడుతుంది.

ప్రతి గణిత విభాగానికి, ఉన్నత, మధ్య, మరియు దిగువ స్థాయిలు అనేవి, మొత్తం గణిత పరీక్షలోప్రావీణ్యం సాధించిన విద్యార్థులతోపోలిస్తే ఆ విభాగంలోమీ విద్యార్థి నైపుణ్యాలు ఎలా ఉన్నాయోవివరిస్తాయి. ఈ స్థాయిలు ప్రతి రంగానికి సంబంధించిన ప్రత్యేక స్కోర్లను సూచించవు.

గణిత వర్గాలు

ఆశించిన నైపుణ్యాలు	పనితీరు
ముఖ్య విషయము తరగతి స్థాయిలోని అత్యంత ముఖ్యమైన గణిత భావనలను అర్థం చేసుకోవడం మరియు అమలు చేయడం. మరింత సమాచారం కోసం, దయచేసి మీ విద్యార్థుల తరగతి స్థాయికి ఆశించే నైపుణ్యాలను క్రింద పరిశీలించండి.	 ఉన్నత స్థాయి
అదనపు మరియు సహాయక సమాచారం గ్రేడ్ స్థాయి గణితాన్ని సమగ్రంగా అర్థం చేసుకోవడాన్ని సులభతరం చేయడానికి, సహాయక గణిత నైపుణ్యాలను వినియోగించడం. మరింత సమాచారం కోసం, దయచేసి మీ విద్యార్థుల తరగతి స్థాయికి ఆశించే నైపుణ్యాలను క్రింద పరిశీలించండి.	 తక్కువ స్థాయి
గణిత తార్కికతను వ్యక్తీకరించడం గణిత భాష లేదా ప్రాతినిధ్యాలను ఉపయోగించి గణిత ఆలోచనా విధానాన్ని వివరించడం, మరియు ఒక పరిష్కారం ఎందుకు సమంజసమో చూపించడం. మరింత సమాచారం కోసం, దయచేసి మీ విద్యార్థుల తరగతి స్థాయికి ఆశించే నైపుణ్యాలను క్రింద పరిశీలించండి.	 మధ్య స్థాయి
నమూనా తయారీ మరియు అనువర్తనం వాస్తవ ప్రపంచ సమస్యలను పరిష్కరించడానికి — పరిస్థితులను సంఖ్యలు, చిహ్నాలు లేదా నమూనాల రూపంలోసూచిస్తూ, తగిన వ్యూహాలు లేదా సాధనాలను ఎంచుకోవడం ద్వారా — గణితాన్ని వినియోగించడం. మరింత సమాచారం కోసం, దయచేసి మీ విద్యార్థుల తరగతి స్థాయికి ఆశించే నైపుణ్యాలను క్రింద పరిశీలించండి.	 తక్కువ స్థాయి

మీ తదుపరి చర్యలు

మీ విద్యార్థి ఉపాధ్యాయుల కోసం ప్రశ్నలు

- ఈ సంవత్సరం, నా విద్యార్థి గణితంలోఏమేమి నేర్చుకుంటున్నాడు?
- నా విద్యార్థి తరగతి స్థాయి అంచనాలకు అనుగుణంగా ఎలా రాణిస్తున్నాడు?
- నా విద్యార్థి తరగతి స్థాయి అంచనాలకు అనుగుణంగా ఎలా రాణిస్తున్నాడు?
- నా విద్యార్థికి మీరు ఏ వనరులను సిఫార్సు చేస్తారు?

మీకు మరియు మీ విద్యార్థికి అవసరమైన వనరులు

- కుటుంబ నివేదికలకు సంబంధించిన వనరులను ఇక్కడ పొందండి **https://il.mypearsonsupport.com/family-portal/.**
- మీ విద్యార్థి యొక్క తోటి విద్యార్థుల పనితీరు గురించి మరింత సమాచారాన్ని తెలుసుకోవడానికి **illinoisreportcard.com** ను సందర్శించండి.
- IAR అసెస్మెంట్ గురించి మరింత సమాచారాన్ని తెలుసుకోవడానికి, **isbe.net/isa** ను సందర్శించండి..

అంచనా వేయబడిన క్వాంటైల్ కొలత: **610Q** మరియు పరిధి: **510Q - 660Q**

విద్యార్థి గణిత సామర్థ్యం ఆధారంగా గణిత బోధనకు సంబంధించిన వనరులను కనుగొనడానికి Quantile® Framework for Mathematics ను ఉపయోగించవచ్చు. గణిత నైపుణ్యంలోవిద్యార్థికి సహాయపడేందుకు సంబంధించిన వనరులను పొందడానికి మరియు మరింత తెలుసుకోవడానికి, **http://hub.lexile.com/for-parents/ ను సందర్శించండి.**

ILLINOIS Assessment of Readiness

తరగతి స్థాయిని బట్టి ఆశించే గణిత నైపుణ్యాలు

3వ తరగతి	
ముఖ్య విషయము	100 లోపు గుణకారం మరియు భాగహారం, వైశాల్యానికి మరియు గుణకారానికి మధ్య ఉన్న సంబంధం, మరియు భిన్నాల గురించిన ప్రాథమిక అవగాహన వంటి తరగతి స్థాయి గణితంలోని అత్యంత ముఖ్యమైన అంశాలను అర్థం చేసుకోవడం మరియు వాటిని వర్తింపజేయడం.
అదనపు మరియు సహాయక సమాచారం	తరగతి-స్థాయి గణితంపై సమగ్ర అవగాహనను పెంపొందించడానికి, బహుళ-అంకెల అంకగణితంలో స్థాన విలువ, బహుభుజుల చుట్టుకొలత మరియు రేఖాచిత్రాలపై దత్తాంశాన్ని సూచించడం వంటి ప్రాథమిక గణిత నైపుణ్యాలను ఉపయోగించడం.
గణిత తార్కికతను వ్యక్తీకరించడం	గణిత ఆలోచనా విధానాన్ని వివరించడం, గణిత భాష లేదా ప్రాతినిధ్యాలను ఉపయోగించడం, ప్రత్యేకంగా సమాన సమూహాలు, దత్తాంశ పట్టికలు మరియు గణిత ప్రక్రియల లక్షణాలకు సంబంధించి ఒక సాధన ఎందుకు సరైనదో నిరూపించడం.
నమూనా తయారీ మరియు అనువర్తనం	పరిస్థితులను సంఖ్యలు, చిహ్నాలు లేదా నమూనాలతో సూచించడం ద్వారా మరియు కొలత, అంచనాతో కూడిన ఒక-సోపాన సమస్యలకు సరిపోయే వ్యూహాలు లేదా సాధనాలను ఎంచుకోవడం ద్వారా నిజ-ప్రపంచ సమస్యలను పరిష్కరించడానికి గణితాన్ని ఉపయోగించడం.

4వ తరగతి	
ముఖ్య విషయము	బహుళ అంకెల గుణకారం మరియు భాగహారం, భిన్నాల సమానత్వం మరియు క్రమబద్ధీకరణ, ఇంకా భిన్నాలతో చేసే గణిత ప్రక్రియలు (సంకలనం, వ్యవకలనం మరియు పూర్ణ సంఖ్యల గుణకారం) వంటి తరగతి స్థాయి గణితంలోని అత్యంత ముఖ్యమైన అంశాలను అర్థం చేసుకొని, వాటిని వర్తింపజేయడం.
అదనపు మరియు సహాయక సమాచారం	తరగతి-స్థాయి గణితంపై మొత్తం అవగాహనను బలపరచడానికి, బహుళ అంకెలు గల సంఖ్యల స్థాన విలువను సాధారణీకరించడం, భిన్నాల దశాంశ రూపాలు మరియు కొలతల మార్పిడులు వంటి సహాయక గణిత నైపుణ్యాలను ఉపయోగించడం.
గణిత తార్కికతను వ్యక్తీకరించడం	గణిత ఆలోచనా విధానాన్ని, గణిత భాష లేదా ప్రాతినిధ్యాలను ఉపయోగించి వివరించడం, మరియు ఒక సాధన ఎందుకు సరైనదో చూపించడం ప్రత్యేకించి బహుళ-దశల ప్రక్రియలకు సంబంధించి మరియు జ్యామితీయ ఆకృతులను వాటి లక్షణాల ద్వారా విశ్లేషించడం.
నమూనా తయారీ మరియు అనువర్తనం	సంఖ్యలు, చిహ్నాలు లేదా నమూనాలతో పరిస్థితులను సూచించడం ద్వారా మరియు నాలుగు గణిత ప్రక్రియలతో కూడిన బహుళ-దశల పద సమస్యలకు సరిపోయే వ్యూహాలు లేదా సాధనాలను ఎంచుకోవడం ద్వారా నిజ జీవిత సమస్యలను పరిష్కరించడానికి గణితాన్ని ఉపయోగించడం.

ILLINOIS Assessment of Readiness

5వ తరగతి	
ముఖ్య విషయము	బహుళ-అంకెల దశాంశ గణనలు, ఘనపరిమాణం మరియు భిన్న హారాలు గల భిన్నాల కూడిక, తీసివేత వంటి తరగతి స్థాయి గణితంలోని అత్యంత ముఖ్యమైన అంశాలను అర్థం చేసుకోవడం మరియు వాటిని వర్తింపజేయడం.
అదనపు మరియు సహాయక సమాచారం	తరగతి-స్థాయి గణితంపై సమగ్ర అవగాహనను పెంపొందించడానికి, దశాంశ స్థాన విలువ, నిరూపక తలంలోరేఖాచిత్రం గీయడం మరియు ద్విమితీయ ఆకృతులను వర్గీకరించడం వంటి సహాయక గణిత నైపుణ్యాలను ఉపయోగించడం.
గణిత తార్కికతను వ్యక్తీకరించడం	గణిత ఆలోచనా విధానాన్ని వివరించడం, గణిత భాష లేదా ప్రాతినిధ్యాలను ఉపయోగించడం, ప్రత్యేకంగా భిన్నాల ప్రక్రియలు మరియు ఘనపరిమాణ లెక్కలకు సంబంధించి ఒక సాధన ఎందుకు సరైనదోనిరూపించడం.
నమూనా తయారీ మరియు అనువర్తనం	పరిస్థితులను సంఖ్యలు, చిహ్నాలు లేదా నమూనాలతోసూచించడం ద్వారా మరియు బహుళ సోపానాల ఘనపరిమాణం మరియు యూనిట్ మార్పిడి సమస్యలకు సరిపోయే వ్యూహాలు లేదా సాధనాలను ఎంచుకోవడం ద్వారా నిజ-ప్రపంచ సమస్యలను పరిష్కరించడానికి గణితాన్ని ఉపయోగించడం.

6వ తరగతి	
ముఖ్య విషయము	నిష్పత్తులు మరియు యూనిట్ రేట్లు, భిన్నాలను భిన్నాలతోభాగించడం మరియు ప్రాథమిక బీజగణిత సమాసాలు మరియు సమీకరణాలు వంటి అత్యంత ముఖ్యమైన తరగతి స్థాయి గణిత అంశాలను అర్థం చేసుకోవడం మరియు వర్తింపజేయడం.
అదనపు మరియు సహాయక సమాచారం	తరగతి-స్థాయి గణితంపై సమగ్ర అవగాహనను బలపరచడానికి, సాంఖ్యక వైవిధ్యం, దత్తాంశ పంపిణీలు మరియు బహుభుజుల వైశాల్యం/ఉపరితల వైశాల్యం వంటి సహాయక గణిత నైపుణ్యాలను ఉపయోగించడం.
గణిత తార్కికతను వ్యక్తీకరించడం	గణిత ఆలోచనా విధానాన్ని వివరించడం, గణిత భాష లేదా ప్రాతినిధ్యాలను ఉపయోగించడం మరియు, ప్రత్యేకంగా చరరాశి సంబంధాలు, ధన మరియు రుణ సంఖ్యలకు సంబంధించి ఒక పరిష్కారం ఎందుకు సరైనదోనిరూపించడం.
నమూనా తయారీ మరియు అనువర్తనం	వాస్తవ ప్రపంచ సమస్యలను పరిష్కరించడానికి, పరిస్థితులను సంఖ్యలు, చిహ్నాలు లేదా నమూనాల ద్వారా సూచిస్తూ; శాతాలు, నిష్పత్తులు, అలాగే ధన మరియు రుణ సంఖ్యలకు సంబంధించిన సమస్యలకు సరిపోయే వ్యూహాలు లేదా సాధనాలను ఎంచుకోవడం ద్వారా గణితాన్ని వినియోగించడం.

ILLINOIS Assessment of Readiness

7వ తరగతి	
ముఖ్య విషయము	సంఖ్యల పోలికలు మరియు అన్ని సంఖ్యలతో(ధనాత్మక, రుణాత్మక, భిన్నాలు మరియు దశాంశాలు) చేసే గణిత ప్రక్రియలతోసహా, తరగతి స్థాయిలోని అత్యంత ముఖ్యమైన గణిత అంశాలను అర్థం చేసుకోవడం మరియు వాటిని వర్తింపజేయడం.
అదనపు మరియు సహాయక సమాచారం	తరగతి-స్థాయి గణితంపై సమగ్ర అవగాహనను బలపరచడానికి, స్కేల్ డ్రాయింగ్‌లు, నిర్దిష్ట పరికరాలను ఉపయోగించి ఆకారాలను సృష్టించడం మరియు సంభావ్యత నమూనాలు వంటి సహాయక గణిత నైపుణ్యాలను ఉపయోగించడం.
గణిత తార్కికతను వ్యక్తీకరించడం	గణిత ఆలోచనా విధానాన్ని వివరించడం, గణిత భాష లేదా ప్రాతినిధ్యాలను ఉపయోగించడం మరియు ముఖ్యంగా సంఖ్యా రేటు స్థిరత్వం మరియు గణిత ప్రక్రియల ధర్మాలకు సంబంధించి, ఒక పరిష్కారం ఎందుకు సరైనదో నిరూపించడం.
నమూనా తయారీ మరియు అనువర్తనం	వాస్తవ ప్రపంచ సమస్యలను పరిష్కరించడానికి, పరిస్థితులను సంఖ్యలు, చిహ్నాలు లేదా నమూనాల ద్వారా సూచిస్తూ; బహుళ-దశల శాత సంబంధిత, అలాగే డిస్కౌంట్ సమస్యలకు సరిపోయే వ్యూహాలు లేదా సాధనాలను ఎంచుకోవడం ద్వారా గణితాన్ని వినియోగించడం.

8వ తరగతి	
ముఖ్య విషయము	తరగతి స్థాయికి సంబంధించిన అత్యంత ముఖ్యమైన గణిత అంశాలను, అలాగే రేఖల సమీకరణాలను మరియు ప్రత్యేక రకాల సమీకరణాల నిర్వచక ధర్మాలను అర్థం చేసుకోవడం, వాటిని అన్వయించడం.
అదనపు మరియు సహాయక సమాచారం	తరగతి-స్థాయి గణితంపై మొత్తం అవగాహనను బలపరచడానికి, పైథాగరస్ సిద్ధాంతం, ఘాతాలు మరియు వర్గమూలాలు, మరియు రెండు సంబంధిత భాగాలు గల దత్తాంశం (స్కాటర్ ప్లాట్‌లు) వంటి సహాయక గణిత నైపుణ్యాలను ఉపయోగించడం.
గణిత తార్కికతను వ్యక్తీకరించడం	ముఖ్యంగా రేఖీయ విలువలు మరియు జ్యామితీయ పరివర్తనలకు సంబంధించి—గణిత భాష లేదా ప్రాతినిధ్యాలను ఉపయోగించి గణిత ఆలోచనా విధానాన్ని వివరించడం, మరియు ఒక పరిష్కారం ఎందుకు సరైనదో నిరూపించడం.
నమూనా తయారీ మరియు అనువర్తనం	వాస్తవ ప్రపంచ సమస్యలను పరిష్కరించడానికి, పరిస్థితులను సంఖ్యలు, చిహ్నాలు లేదా నమూనాల ద్వారా సూచిస్తూ; సరళరేఖల సమీకరణాలు మరియు రెండు చరరాశుల దత్తాంశ విశ్లేషణకు సరిపోయే వ్యూహాలను లేదా సాధనాలను ఎంచుకోవడం ద్వారా గణితాన్ని వినియోగించడం.